నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 07 | జూన్ 2024 పేజీలు 8




# భూ కబ్జాదాలకు.. దౌర్జన్యాలకు పాల్పడే వారి తాటతీస్తాం

- సీమలో అన్ని ప్రాంతాలకు నీరు
- ప్రాజెక్టుల నిర్మాణాలకు తెలుగుదేశం కట్టుబడి ఉంది
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైకాపా పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయిందని.. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని.. ఈయన పాలనలో అహంకారం ..అరాచకాలు..భూకబ్జాలు..ఇసుక మాఫియా తదితర వాటితో రాష్ట్ర ప్రజలు విసిగిపోయి వైకాపాకు ఓటుతో తగిన బుద్ధి చెప్పి నామరూపాల్లేకుండా చేశారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం ఎంపీ బైరెడ్డి శబరి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా నాయకులు భూకబ్జాలు,దౌర్జన్యాలకు పాల్పడితే వారి మిగతా 2లో


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

## ప్రజల ప్రాణాలతో
# చెలగాటం



కాలువలో మంచి నీటి పైపులు ఉన్న దృశ్యం

- పొంచి ఉన్న ప్రమాదం
- డ్రైనేజీ కాలువల్లో పైప్‌లైన్లు
- కలుషితమవుతున్న శుద్ధ జలం
- ఆందోళన చెందుతున్న ప్రజలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర ప్రజల ప్రాణాలతో ప్రజాప్రతినిధులు చెలగాటమాడుతున్నారు. పాతనగరంలో ఏ వార్డులో చూసినా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉన్నాయి. ఆ పైప్‌లైన్లు ఏ మాత్రం లీకేజీ అయినా మరుగునీరు కలిసిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నగర అభివృద్ధి కోసం అన్ని కోట్లు.. ఇన్ని కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం తప్ప డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్లను మార్చాలని ఏ కోశానా లేదు. ఎప్పుడో 40-50ఏళ్ల క్రితం వేసిన పైప్‌లైన్లు అప్పుడప్పుడు లీకేజీ కావడం సర్వసాధారణం. గతంలో పాతనగరంలో కొన్ని వార్డుల్లో పైప్‌లైన్లు లీకేజీ అయి మిగతా 2లో

# ఉప్పొంగిన కాకిలేరు వాగు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల కేంద్రంలో నైరుతి ఋతుపవనాల ప్రభావంతో బుధవారం అర్ధరాత్రి ఆయా గ్రామాలలో కురిసిన కుండపోత వర్షానికి వాగులు, వంకలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నంద్యాల, చింతలపల్లి, కడుమూరు తదిర గ్రామలకు వెళ్లే ఆర్‌టీసీ బస్సులు, వాహనాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు వంతెన ఉండడంతో వర్షపు నీటి ప్రవాహం కారణంగా ఆర్‌టీసీ బస్సులు నడపలేదు. ఈ విషయం తెలిసిన వెంటనే నందికోట్కూరు ఎంఎల్‌ఏ గిత్తా జయసూర్య, మండల టీడీపీ కన్వీనర్‌తో కలసి మిడ్తూరు మండల కేంద్రంలో జలమయం అయిన ఎస్సీ కాలనీని పరిశీలించారు.ఇళ్ళలోకి మోకాలిలోతు నీరు అర్ధ రాత్రి నుంచి ప్రవహించడంతో కొందరి ఇళ్ళలోకి ఏకంగా వర్షపు నీరు చేరి ధాన్యం మొత్తం తడిసి ముద్దాయయ్యాని కాలనీ వాసులు ఎంఎల్‌ఏ జయసూర్య ముందు వాపోయారు. త్వరలోనే దీనిపై కాకిలేరు వాగును వెడల్పు చేసి కొత్త బిడ్జి నిర్మాణం చేపట్టి ఎస్సీ కాలనీకి నీరు రాకుండాశాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మిగతా 2లో


వర్షం ధాటికి కూలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంఎల్‌ఏ జయసూర్య

- తెగిన రోడ్లు, కూలిన ఇళ్ళు
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జయ సూర్య, కాతా రమేష్‌రెడ్డి


వాగులో కొట్టుకుపోయిన గడ్డివాము, కారు



ఉధృతంగా ప్రవహిస్తున్న కాకిలేరు వాగు

## పోలింగ్ కౌంటింగ్
# సజావుగా ముగిసింది

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జిల్లా ప్రశాంతంగా, విజయవంతంగా సాధారణ ఎన్నికల-2024 ప్రక్రియ సాగిందని, సహకరించిన అందరికీ జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

## ప్రభుత్వం మారడంతో
# కాంట్రాక్టర్ల తిప్పలు

- బిల్లులు చేయించుకొనే ప్రయత్నంలో కాంట్రాక్టర్లు
- బిల్లుల కోసం ఫైల్ కదలిస్తున్న వైసీపీ నేతలు


మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టర్ల ఫైళ్లను బిల్లులు చేస్తున్న అధికారులు

# పొంగిపొర్లిన వాగులు

- వాగులో చిక్కుకున్న బస్సు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** సంజామల మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వంకలు, వాగులు పొర్లి ప్రవహించడంతో పలు రూట్లకు వెళ్ళే బస్సులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాలేరు వాగు పొంగి ప్రవహించడంతో ఆ రూట్లో వెళ్లే ఒక బస్సు ప్రవాహానికి వంకలో ఒకవైపు దూసుకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడ్డారు. బస్సులోంచి దిగి ప్రయాణీకులు ఒడ్డుకు చేరడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. అలాగే మండలంలోని పలు వాగులు, వంకలు పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు మిగతా 2లో


వాగులో చిక్కుకున్న బస్సు

సూర్య
శుక్రవారం | 07 | జూన్ 2024

## భూ కబ్జాదారులకు..దౌర్జన్యాలకు పాల్పడే వారి తాటతీస్తాం

(మొదటి పేజి తరువాయి)

హెచ్చరించారు. ఇప్పటి వరకు వారు చేసిన దౌర్జన్యాలకు వారిపై కేసులు పెట్టి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. వైకాపా పాలనలో రాయలసీమ అభివృద్ధి దారుణంగా దెబ్బతిందన్నారు. సీమలోని ప్రాజెక్టులకు నీరు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. సీమను సస్యశ్యామలం చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అలాగై తీగెలవంతెన బదులు రోడ్ కం బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వాటిని చంద్రబాబు పరిష్కరిస్తారన్నారు. నీటిపారుదల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. పేద ప్రజలకు ఇంటి వసతితో పాటు నీటి వసతి కల్పిస్తామన్నారు. జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ తీసుకుని వచ్చి ప్రజలను గజగజలాడించారు. ఇది ప్రజలకు నచ్చక ఎదురుతిరిగారన్నారు. ఇక్కడికి డబ్బు సంచులు తీసుకుని వచ్చారని వారి ఆటకట్టిస్తామన్నారు. ఎవరిజోలికి వచ్చినా..ప్రజలను ఇబ్బంది పెట్టినా వారిని వదిలేది లేదని హెచ్చరించారు.

# పొంగిపొర్లిన వాగులు

(మొదటి పేజి తరువాయి)

వెళ్లే రాకపోకలు స్తంభించాయి. కోవెలకుంట్లలోని బస్టాండు ఆవరణలో వర్షపు నీరు అధికంగా చేరడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇన్‌గేట్, అవుట్‌గేట్‌లలో నీరు రోడ్డుపైన నిలువడడంతో బస్టాండులోకి వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్.టీ.సీ అధికారులు గత రెండు రోజుల నుండి మోటర్లు పెట్టి నీటిని తోడేస్తున్నప్పటికి నీరు తగ్గకపోవడంతో ప్రయాణీకులు బస్టాండుకు వెళ్ళాంటే ఇబ్బందికి గురవుతున్నారు.

## పోలింగ్, కౌంటింగ్ సజావుగా ముగిసింది

(మొదటి పేజి తరువాయి)

గురువారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను గోడౌన్‌లో భద్రపరచి సీల్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంతకుముందు పోలింగ్, ఇప్పుడు కౌంటింగ్ సజావుగా, ప్రశాంతంగా జరిగిందన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల నిర్వహణకు సహకరించని జిల్లా ప్రజలకు, ఓటర్లకు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పోలీసు యంత్రాంగం, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు, పోలింగ్, కౌంటింగ్ సిబ్బంది, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఇతర అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్ల తిప్పలు



మున్సిపల్ కార్యాలయం

**ఆదోని, మేజర్‌న్యూస్** : వైసీపీ ప్రభుత్వం ఓడిపోయి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ కాంట్రాక్టర్లు బిల్లుల కోసం కార్యాలయాల్లో మకాం వేశారు. పట్టణ వార్డులలో వివిధ అభివృద్ధి కోసం చేపట్టిన పనుల బిల్లుల కోసం వైసీపీ నేతలు ప్రభుత్వం మారడంతో తమ బిల్లులను పెండింగ్ పెడతారన్న పుకార్లు నెలకొంది. దీంతో తక్షణమే తమ బిల్లును చేయించుకోవాలని ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. ఇందులోభాగంగానే ఆదోని పురపాలక సంఘంలో వైసీపీ నేతలు ఇప్పటి వరకు చేసిన పలు కాంట్రాక్టర్ల పనుల బిల్లులను చక చక చేయించుకొనే పనుల్లో నిమగ్నమయ్యారు. ఏకంగా కార్యాలయాల్లో కూర్చోని అధికారులతో తమ బిల్లు ఫైళ్లను సిఎఫ్‌సిఎంఎస్ చేయించుకునేందుకు ప్రయత్నించారు. ఇందుకు అనుకూలంగా మున్సిపల్ అధికారులు కూడ వారి బిల్లులను చెక్కపెట్టేందుకు కాంట్రాక్టర్లకు సహకరించి బిల్లులను సిఎఫ్ఎంఎస్ చేసి ఫైళ్లను ముందుకు పంపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. కాంట్రాక్టర్లు చేసిన పనులపై నాణ్యత పనుల విధానాలను సరి చేసుకోకుండా బిల్లు చేసేందుకు అధికారులు వైసీపీ కాంట్రాక్టర్లకు మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు వైసీపీ నాయకులకు సహకారాలు పూర్తిగా అందించి వారిని బిల్లుల నుంచి బయటకు వేసే ప్రయత్నం కూడ కార్యాలయపు అధికారులు పుష్కలంగా సహకరిస్తున్నారన్న విమర్శలు కూడ లేకపోలేదు. ఏది ఏమైనా వైసీపీ కాంట్రాక్టర్లు తమ బిల్లును లాక్కునేందుకు చేస్తున్న ప్రయత్నం విజయవంతమైతే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

## కూటమికి ప్రజలు పట్టం కట్టడం హర్షణీయం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి పట్టం కట్టడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు, సర్వజన ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మన్న అన్నారు. గురువారం బి.తాండ్రపాండు గ్రామంలో ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. జగన్ అరాచక పాలనతో విసుగుచెందిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్ధతు తెలిపారన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో మంచి పాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. రాజధాని లేని రాష్ట్రానికి మంచి రాజధానిని నిర్మించాలని కోరారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం దళిత నియోజకవరాగ్లో దళిత ఎమ్మెల్యేలకు పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో విజయుడు, నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మాదన్న, వెంకటేశ్వర్లు, చందు, విజయ్, క్రిష్ణ, రమేష్, ప్రకాష్, ఎల్లస్వామి, వెంకటేశ్వర్లు, రాజకుమార్ పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

(మొదటి పేజి తరువాయి)



ప్రజలు కలుషిత నీటిని తాగి ఇబ్బందులు పడిన సంఘటనలున్నాయి. ఇదిలా ఉండగా మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడం, పంప్ హౌస్‌లో సక్రమంగా ఫిల్టరైజేషన్ చేయకుండా నీటిని సరఫరా చేయడంతో మురికినీటిని తాగలేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కల్లూరు కాలనీల్లో కొళాయిలకు ఒండ్రునీరు వస్తున్నాయని ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదు. నగరంలో 6లక్షలకుపైగా జనాభా ఉంది. ఇందులో 52వవార్డులుండగా మూడు నియోజకవర్గాలు కలిసి ఉన్నాయి. కర్నూలు నియోజకవర్గంలో 33వార్డులు, పాణ్యం నియోజకవర్గంలో 16,కోడుమూరు నియోజకవర్గంలో మూడువార్డులున్నాయి. నగర ప్రజలకు తాగునీరు, ఇతర అవసరాల కోసం 85-87ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి సరఫరా కోసం 1,387కిలోమీటర్లు ఏసీహెచ్‌డీటీ, పీవీసీ, డీఏఎంఎస్, పీఐజీఐఎస్‌వై వంటి రకాల పైప్‌లైన్లు ఉన్నాయి. అయితే పాతనగరంలోని 12వార్డుల్లో మొత్తం డ్రైనేజీ కాలువల్లో పైప్‌లైన్లు ఉన్నాయి. పాతకాలం నాటి పైప్‌లైన్లు కావడంతో అవి ఎప్పుడు లీకేజీ అవుతున్నా యోనన్న భయాందోళనతో ప్రజలు జీవనం సాగిస్తున్నా రు. నగర పాలక సంస్థకు ఏడాదికి రూ.200కోట్ల ఆదాయం వస్తుంది. వాటిలో సిబ్బంది జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులతో పాటు విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రూ.25కోట్లు చెల్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. రూ.కోట్ల ఆదాయం వస్తున్నా తాగునీటి సరఫరా కోసం సురక్షితమైన పైప్‌లైన్ల ఏర్పాట్లుకు ం ండ ్ , మూడుకోట్లు ఖర్చు చేయలేరా అని పలువురు విమర్శలు చేస్తున్నారు. కార్పొరేషన్‌కు వచ్చిన ఆదాయంలో కూడళ్ల అభివృద్ధి, డివైడర్లకు రంగులు వేయడం, పార్కులను అభివృద్ధి చేస్తున్నారే కానీ ప్రజలకు శుద్ధనీరు అందించేందుకు తాగునీటి పైప్‌లైన్లు వేయడంలో మాత్రం ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.





రవిప్రకాష్ నాయుడు, డీఈ

**పాత పైప్‌లైన్లను మారుస్తాం: రవిప్రకాష్ నాయుడు, డీఈ** : పాతనగరంలో కొన్ని వార్డుల్లో డ్రైనేజీ కాలువల్లో ఉన్న పైప్‌లైన్లను మార్చడం జరిగింది. వాటితోపాటు అక్కడక్కడ లీకేజీ అయిన పైప్‌లను వెంటనే గుర్తించి వాటిని సరిచేయడం జరిగింది. మిగిలిన వాటిని వీలైనంత త్వరగా మార్చి ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం.

# ఉప్పొంగిన కాకిలేరు వాగు

(మొదటి పేజి తరువాయి)



కాతా రమేష్‌రెడ్డితో కలసి జలమయం అయిన కాలనీనీ పరిశీలిస్తున్న ఎంఎల్‌ఏ జయసూర్య

ఆ వాగులో దాదాపు అర్థ కిలో మీటరు వరకు గడ్డి వాము వాగు ఉధృతిలో కొట్టుకుపోయింది. అలాగే ఇంటి ముందు నిలిచిన కారు కుడా వాగు ఉధృతిలో కొట్టుకపోయింది. స్థానికుల సహాయంతో కారును బయటీకి తీయడం జరిగింది. ఎంఎల్ఏకు మండల టీడీపీ కన్వనర్ కాతా రమేష్‌రెడ్డి కొన్ని ఏండ్ల నాటి సమస్య ఇది తప్పకుండా పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూడాలని ఎంఎల్ఏను కోరారు. కాకిలేరు వాగు ఉప్పొంగడంతో విద్యుత్ స్తంభాలు నేలరాలాయి. వర్షం దాటికి వాగులు, వంకలు చెరకుచెర్ల, భైరాపురం వద్ద మరియు తలముడిపిలో పీరుసాహెబ్ పేట గ్రామాల మధ్య వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పొలాలు ఎక్కడ చూసిన చెరువులు తలపిస్తున్నాయి. అర్ధరాత్రి కురిసిన వర్షంతో మండల కేంద్రంలో వెంకట లక్షమమ్మ ఇళ్ళు పూర్తిగా నేలమట్టం అయ్యింది కుటుంబ సభ్యులకు ప్రాణనష్టం లేకుండా ఆస్థి నష్టం వాటిల్లిందని ఎంఎల్ఏ గిత్తా జయసూర్య ముందు ఆమె కన్నీరు మున్నీరు అయింది. దీనిపై తక్షణమే ఆర్థిక సహాయం అందేటట్లు చూడాలని తహసిల్దార్ తులశమ్మకు ఆదేశించారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్కా ఇళ్ళు మంజూరు చేస్తామని ఆమెకు హామీ ఇచ్చారు. వాగు ఉప్పొంగడంతో ఎస్ఐ జగన్‌మోహన్ వాహనాలకు అంతరాయం కలగకుండా వాగు ఉధృతిలో రహదారి వెంట వెళ్ళకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఎంఆర్‌వో రామతులసి, సెహనాజ్ విఆర్‌వో వెంకటయ్య, ఆంజనేయులులతో కలసి జలమయం అయిన ఎస్సీ కాలనీలను ఉధృతంగా ప్రవహిస్తున్న కాకిలేరు వాగును పరిశీలించారు. ఆయన వెంట కాతా విష్ణువర్థన్‌రెడ్డి, కాతా హరిసర్వోత్తంరెడ్డి, కాతా మోహన్‌రెడ్డి, కాతా రాజశేఖర్‌రెడ్డి డీలర్ పుల్లన్న, డీలర్ లక్ష్మినారాయణ, బింగి పుల్లన్న, మునాఫ్, రాజు, యేసోబు, సంజన్న, సంజీవ్ తదితరటీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షం.. పొంగిన వాగులు, వంకలు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. బుధవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు, కుంటలు నిండి పారుతుండడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జనజీవనం ఎక్కడికక్కడే స్తంభించిపోయింది. ఎటు చూసినా నీల్లే.. నీళ్ళు కనిపిస్తున్నాయి. బుధవారం రాత్రి పలు మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నీటి నుండి జలకళ సంతరించుకుంది. గురువారం ఉదయం గడివేముల మండలం కేంద్రం సమీపంలో కుందునది, వాగు పక్కన ఉన్న వంకలు పొంగి పొర్లుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. ఎక్కడి ప్రజలు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఎప్పుడు లేనివిధంగా వర్షం భారీస్థాయిలో కురవడంతో ఒక్కసారిగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కొర్రపోలూరు బ్రిడ్జి వద్ద తలముడిపి వద్ద బ్రిడ్డిలపై నీళ్ళు ఎక్కి పారడంతో గ్రామాలకు రాకపోకలు కొన్ని గంటల వరకు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలో వాగు వర్షపునీటితో పొంగి పొర్లుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వాగులు వర్షపునీటితో నిండి ప్రవహిస్తుండడంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సంతోషం వెల్లిబుచ్చుతున్నారు. కురుస్తున్న వర్షాలకు కుందూ నది పరివాహక వ్యవసాయ పొలాలు పూర్తిగా జలమయమైపోయాయి. ఏది ఏమైనప్పటికి కురుస్తున్న వర్షాలకు మండలంలోని ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పారిశుధ్య సిబ్బంది తక్షణమే స్పందించి మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# తెగిపోయిన సర్క్యులేషన్ ట్యాంక్

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** పాతపాడు, యాగంటి గ్రామాల మధ్యలో భూగర్భజలాల అభివృద్ధి కోసం సర్క్యులేషన్ ట్యాంకును నిర్మించడం జరిగింది. అయితే గురువారంనాడు కురిసిన భారీ వర్షానికి ఎగువ నుండి అధికంగా నీరు రావడంతో సర్క్యులేషన్ ట్యాంకు పూర్తిగా నిండింది. అయినా వరద ఉధృతి తగ్గకపోవడంతో కట్ట కాస్త తెగి ఆ తరువాత కోతకు గురైంది. ఈ సర్క్యులేషన్ ట్యాంకు వల్ల పాతపాడు, మీరాపురం గ్రామాలకు చెందిన రైతుల బోరు బావుల్లో భూగర్భజలాలు వృద్ధి చెందేవి ఈ కట్ట తెగిపోవడంతో ఆయా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



తెగిపోయిన సర్క్యులేషన్ ట్యాంక్



మౌలానా ముస్తాక్ అహమ్మద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలికిన ప్రజలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలికారని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహమ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన పీడ జూన్ 4న వదిలిపోయిందని అన్నారు. గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని మరిచిపోయిందని అన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తెదేపా విజయానికి కృషి చేసిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లీం మైనార్టీ నాయకులు, మత పెద్దలు మౌలానా ముస్తాక్ అహమ్మద్‌ను సన్మానించారు.

## నేరజల్ల సుంకులమ్మ ఆలయంలో భక్తుల సందడి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామ సమీపంలోని నేరజల్ల సుంకులమ్మ ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. అమావాస్య కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు యోగేష్ అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు యోగేష్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అందువల్లే అమ్మవారిని దర్శించుకోవడానికి వందలాదిమంది భక్తులు వస్తారని తెలిపారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

# క్రైమ్ స్పాట్

## వ్యక్తి హత్య

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె గ్రామంలో ఒక మహిళ అదే గ్రామంలోని మంజుల రామాంజి, మంజుల పెద్ద పుల్లయ్య అను వ్యక్తులతో చనువుగా ఉంటుంది అనే విషయంలో మహిళ భర్త అయిన మంజుల నాగేంద్ర వయస్సు 34 మంజుల రామాంజి, మంజుల పెద్ద పుల్లయ్యను మందలించాడు. మందలించాడన్న కోపంతో మంజుల రామాంజి, మంజుల పెద్ద పుల్లయ్య మరియు మంజుల మనోహర్‌లు కలిసి రాత్రి మద్యం తాగడానికి అని బయటకు పిలుచుకొని వెళ్లి రాత్రి 9గంటలకు చింతలాయపల్లె గ్రామంలోని గంగమ్మ గుడి సమీపంలో మంజుల నాగేంద్రతో కలిసి మద్యం తాగించి తర్వాత మంజుల నాగేంద్రను ముగ్గురు కలిసి రాళ్లతో కొట్టి చంపారు. మృతుడి అన్న అయిన మంజుల నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సి.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



మృతి చెందిన నాగేంద్ర

## మాయలూరు, రేవనూరు పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు, మాయలూరు పీహెచ్‌సీల లో జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీజలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్ పీ, ఏఎన్ఎంలను వెల్‌నెస్ సెంటర్‌లో జరిగే సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బీ.సీ.జీ టీకాను 60 సంవత్సరాలూ దాటినవారందరూ టీకాను వేసుకోనేలా ప్రోత్సహించాలని ఆశాలను ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది అందించే సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది ఆయా సెంటర్లలో అందుబాటులో ఉండి అందరికి వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అవసరమైన వారందరికి మంచి సేవలు అందించి గుర్తింపు పొందాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునిత, స్టేట్ నోడల్ ఆఫీసర్ రామనాథరావు, డిస్ట్రిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, ఎంసీహెచ్‌పీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీజ, రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్ విద్యాసాగర్, మాయలూరు పీహెచ్‌సీ డాక్టర్ రాబర్ట్‌కెనడీ, డాక్టర్ అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా రామదాసుగౌడ్



రామదాసుగౌడ్

**దేవనకొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా దేవనకొండ మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామానికి చెందిన రామదాసు గౌడును నియమించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తెలిపారు.గురువారం ఆయన చరవాణి ద్వారా విలేకరులతో మాట్లాడుతూ దేవనకొండ మండలంలో రామదాసు గౌడ్ కుటుంబం గత కొన్నేళ్లుగా టిడిపి పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కాబట్టి వారి కుటుంబానికి పార్టీ అండగా నిలిచేందుకే పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు.అనంతరం రామదాసు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించినందుకు మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో టిడిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

### శ్రీశైలం ప్రాజెక్టు జీవితకాలం పెరగడానికి

# సిద్ధేశ్వరం నిర్మాణం తప్పనిసరి

- 10న ఛలో సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవం
- సమితి కార్యాలయంలో కరపత్రాల విడుదల
- బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ కరువు పరిష్కారానికి, శ్రీశైలం ప్రాజెక్టు జీవిత కాలం పెరగడానికి సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవ కరపత్రాలను సమితి కార్యవర్గ సభ్యులు విడుదల చేశారు. ఈసందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర విభజన చట్టం రాయలసీమ అభివృద్ధికి అనేక హక్కులను కల్పించినప్పటికీ ఈ హక్కులను అమలుపరచడం అటుంచి గతంలో ఉన్న నీటి హక్కులను కూడా పాలకులు విస్మరించి రాయలసీమకు ద్రోహం చేస్తున్న నేపథ్యంలో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వేలాది మంది రైతులతో మే 31 2016న రాయలసీమ ప్రజా సంఘాలు నిర్వహించాయని ఆయన గుర్తు చేశారు. ఈచారిత్రాత్మక రాయలసీమ ఉద్యమ నేపథ్యంలో పాలకులు రాయలసీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీలు రాయలసీమ అంశాలను తమతమ మేనిఫెస్టోలో ప్రకటించాయి. కాని పాలకులు పదేళ్లుగా ప్రకటనలతో, కంటితుడుపు చర్యలతో రాయలసీమను మోసం చేశారు. దీనితో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పురోగతి సాధించకపోగా సాగునీటి నిర్మాణాలు శిథిల నిర్మాణాలుగా నేడు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మన సాగునీటి హక్కులకు కేంద్రం అక్టోబర్ 2023లో తీసుకుని వచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌లో గండికొడుతున్నా పాలక ప్రతిపక్షాలు నోరు మెదపక రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు హక్కులుగా ఉన్న నీటిని కూడా పొందకుండా ఉండే పరిస్థితిని కలుగచేస్తున్నాయని విమర్శించారు. ఏపీలో 41శాతం భూభాగం ఉన్న రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో 41శాతం నిధులు కేటాయించడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతంతో సమానంగా రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో మరో 20శాతం నిధులను అదనంగా కేటాయించాలన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ సాగునీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని, దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టెల్పాండ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని తద్వారా ఆదా అయిన కృష్ణా జలాలపై ప్రాజెక్టులకు అందించాలన్నారు. కల్వకుర్తి-నంద్యాల హైవేలో భాగంగా కృష్ణానదిపై నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి బదులు రోడ్ కం అలుగు నిర్మించేటట్లు కేంద్ర ప్రభుత్వాన్ని నూతన ప్రభుత్వం ఒప్పించాలన్నారు. జూన్ 10న చేపడుతున్న సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవంలో పెద్ద ఎత్తులో విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు, వివిధ వృత్తుల నిపుణులు, ప్రజలు పాల్గొని రాయలసీమ ఉజ్వల భవిష్యత్తుకు పాలకులపై ఒత్తిడి పెంచే విధంగా పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వైయస్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, రాఘవేంద్ర గౌడ్, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్‌రావులు పాల్గొన్నారు.



8వ వార్షికోత్సవ కరపత్రాలను విడుదల చేస్తున్న సాధన సమితి సభ్యులు

సూర్య



# కోట్ల గెలుపుతో విజయోత్సవ సంబరాలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని కుంటగడ్డ వీధిలో కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయం సాధించడంతో గురువారం టిడిపి నాయకులు కొంగనపల్లె మధు ఆధ్వర్యంలో స్థానిక మహిళల చేత కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల గెలుపుకు కృషి చేసిన పట్టణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బీజేపి, జనసేన నాయకులు ఎర్రగుంట్లపల్లె తులసిరెడ్డి, వేణురెడ్డి, కలచట్ల నాగరాజు, తలారి రామాంజి, గోవిందరెడ్డి, నరసయ్య, రాజేంద్ర, గిరి, శివ, శివప్రసాద్, తిమ్మరాజ్, తిమ్మయ్య, సునీల్, ఓబులేసు, రామకృష్ణ, ప్రతాప్, షరాఫ్, హర్ష, కె.శేఖర్, సుధాకర్, పిక్కిలి శివ, జగదీష్, సునీల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొంగనపల్లె మధుకి కేక్ తినిపిస్తున్న స్థానిక మహిళలు

# జొన్నగిరిలో వజ్రం లభ్యం

## – రూ.2లక్షలకు కొనుగోలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో శుక్రవారం వజ్రం లభ్యమైంది. జొన్నగిరి గ్రామానికి చెందని ఓ రైతు తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉంగాత ఆ రైతుకు వజ్రం లభించింది. ఆ వజ్రాన్ని మద్దికెర మండలం పెరవలి గ్రామానికి ఓ వ్యాపారి రూ. 2లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. దాదాపు గత నెల నుంచి మంలంలో 20వజ్రాలకుపైగా లభ్యమయ్యాయి. ఈ వజ్రాలన గుత్తి, పెరవలి, జొన్నగిరి గ్రామాలకు చెందిన కొందరు వజ్రాల వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# వేరుశనగ సబ్సిడి విత్తనాలు పంపిణీ



వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

**పత్తికొండటౌన్, మేజర్ న్యూస్ :** పత్తికొండ మండల పరిధిలోని చక్రాళ్ల గ్రామంలో గురువారం ఆర్బీకె కేంద్రంలో ఎంపిటీసీ బోయ రాజు టీడీపీ యువ నాయకులు ముని నాయుడు ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ సునాయన, టీడీపీ నాయకులు మొట్టి రమేష్, మొట్టి శ్రీనివాసులు, పులికొండ లోకన్న, చిన్న మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుటుంబసభ్యులకు అభినందనల వెల్లువ



బీసీ రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి విజయం సాధించడంతో బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డిని వారి సతీమణి బీసీ ఇందిరమ్మను వారి సోదరులు బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథ్ రెడ్డిలను కలిసి పూలమాలలు వేసి శాల్వలు కప్పి వారికి అభినందనలను తెలియజేశారు.

# ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్‌కు వేదశీర్వచనాలు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు రీత్యా చావోరేవు లాంటి కీలకమైన పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో ఏకపక్ష విజయం అందుకున్న నంద్యాల కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన ఎన్ఎండి ఫరూక్‌కు వేదాశీర్వచనాలు అందించారు పండితులు. గురువారం ఆయన కార్యాలయంలో అత్యధిక ఆధిక్యంతో గెలుపొందిన ఫరూక్ మరింత ఉన్నత స్థానాలు అందుకోవాలని కొత్తగా కొలువుదీరబోతున్న కూటమి ప్రభుత్వంలో మంచి అవకాశాలు లభించాలని వేద పండితులు ప్రమథనంది ప్రధాన అర్చకులు ప్రవీణ్, వారి బృందం ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం ఫరూక్‌ను సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఆయన నేతృత్వంలో నంద్యాల నియోజకవర్గం ప్రజలు అందరికీ మేలు జరగాలని అభివృద్ధి కార్యక్రమాలన్ని పూర్తి కావాలని వారు ఆకాంక్షించారు.



ఎమ్మెల్యే ఫరూక్‌ను వేదాశీర్వచనాలు చేస్తున్న పండితులు

# జగన్ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు

## – నంద్యాలలో అరాచకాలను సాగనివ్వం

## – బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని వైసీపీని చావుదెబ్బ కొట్టారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల జిల్లాలోని ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరపున కోటీశ్వరులు, రియలెస్టేట్ వ్యాపారులు పోటీ చేస్తే కూటమి తరపున ప్రజా సేవ చేసే సాధారణ అభ్యర్థులు పోటీలో నిలబడ్డారని అన్నారు. వైసీపీ నాయకుల రౌడీజం, భూ దందాలు చేసిన వీరికి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. వైసీపీని మట్టి కరిపించి టీడీపీకి పట్టం కట్టారని అన్నారు. పట్టణంలో వైసీపీ నాయకులు ఐదేళ్ల కాలంలో రౌడీజాన్ని పోషించారని, డబ్బు సంచులతో ఇక్కడికి వచ్చి గొడవలు సృష్టించాలని చూస్తే కబడ్దార్ అంటూ హెచ్చరించారు. నంద్యాలకు చరిత్ర ఉందని దాన్ని చెడగొట్టాలని చూస్తే సహించేది లేదని అన్నారు.



మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

వ్యాపారులకు, ప్రజలకు అండగా ఉంటామని బైరెడ్డి హామీ ఇచ్చారు. నంద్యాలలో రౌడీలను వదిలిపెట్టేది లేదని అన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి చర్యలు తీసుకునేలా చూస్తామని పరోక్షంగా రౌడీ షీటర్లను హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత నంద్యాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. చంద్రబాబు దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్తామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో జగన్మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రజలను మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పేరుతో మట్టి తవ్వి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు.

# తెదేపా నాయకులకు ఘనంగా సత్కారం



తెదేపా నాయకులను సన్మానిస్తున్న దృశ్యం



మిఠాయిలు పంచుతున్న ఆర్యవైశ్యులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గం నుంచి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గెలవడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో తెదేపా నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. శ్రీశైలం నియోజకవర్గం టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హుస్సేన్ సాహెబ్, బియ్యం ముర్తుజా ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లాఖాన్, మాజీ సర్పంచు అబ్దుల్ కలాం, మండ్ల శంకర్‌రెడ్డి, బాలశంకర్‌రెడ్డి, మోమిన్ రసూల్, మద్దెల శంకర్‌రెడ్డి, టైలర్ సయ్యద్, రిటైర్డ్ డ్రైవర్ మాలిక్ అహమ్మద్‌లను ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గెలుపుకు కృషి చేసినందుకు వీరిని సత్కరించడం జరిగిందని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చినందుకు అలాగే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గెలిచినందుకు ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ సమీపం వరకు ఇరువైపులా ఉన్న దుకాణాదారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాము, రవి, నాగరాజు, మల్లికార్జున, జనార్ధన్, నాగార్జున, సంజీవరాయప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దు

## – కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** వైసీపీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని, అండగా ఉంటామని కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. గురువారం కర్నూలు మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తామన్న పథకాలకు ఆకర్షితులై ప్రజలు ఓట్లు వేశారన్నారు. దీంతో మన పార్టీ ఓటమి చెందిందన్నారు. కానీ వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటామన్నారు. మన లోపాలను సరిదిద్దుకొని మరింత కష్టపడదామన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, ప్రసన్నకుమార్, విక్రమసింహారెడ్డి, నెహెమ్యా, వెంకటేశ్వర్లు, అస్లాంబాష, చిన్నలక్ష్మన్న, మహబూబ్‌బాష, రమేష్‌నాయుడు, వాసు, శ్రీనివాసరెడ్డి, పాండురంగన్న, మద్దిలేటి, ప్రసన్నకుమార్, మల్లారెడ్డి, చిన్నలక్ష్మన్న, ఎస్ఎంబాష, గుడిపాడు లక్ష్మికాంతరెడ్డి, లింగమయ్య, ఏసేపు, సురేష్, శాంతులు, ఆదాం, వెంకటేష్, అనిల్‌బాష, అహ్మద్అలీ, వెంకటేష్, భాస్కర్, ఫిరోజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోట్లహర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమలూపు సతీష్

# డేటా ఎంట్రీ అప్‌డేట్ ఫాస్ట్‌గా చేయాలి

## – జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సర్వజన వైద్యశాలలో డేటా ఎంట్రీ అప్‌డేట్‌గా చాలా త్వరగా చేయాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం జీజీహెచ్‌లోని ధన్వంతరి హాల్‌లో ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఆయా విభాగంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రియాత్రేషన్, డిశ్చార్జ్ అప్‌డేట్, క్లైమ్ ప్రాసెస్ ఎంత తొందరగా అప్‌డేట్ చేసేత మన వైద్యశాలకు వచ్చే పేద రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యసేవలకు ఆరోగులకు మెడిసిన్ బయట కొనకుండా వారికి ఉచితంగా వస్తాయని, ఆరోగ్య ద్వారా పేషెంట్లకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కేసులలో ప్రియాతిరైజేషన్ తగ్గకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలకు డైరెక్ట్‌గా సందర్శిస్తానన్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో ప్రతి వారం ఆరోగ్యశ్రీ రివ్యూ చేస్తానని తెలిపారు. ఆరోగ్యశ్రీలో బాగా పనిచేసిన సిబ్బందికి బోనస్ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేశ్వరరావు, హేమనళిని, వెంకటరమణ, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి

### పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన

## గౌరుచరితరెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు ఘన సన్మానం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన గౌరు చరిత రెడ్డి,గౌరువెంకట రెడ్డిలను గురువారం వారి స్వగృహంలో పాణ్యం నియేజకవర్గం పరిధిలోని ప్రభుత్వ అధికారులు, టీడీపీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి, గౌరువెంకట రెడ్డిలను గజమాలలు, పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందచేశారు. కేకులు కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కల్లూరు అర్బన్ అధ్యక్షుడు పెరుగు పురుషోత్తం రెడ్డి, పుసులూరు ప్రభాకర్ రెడ్డి, మహేష్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయంలో

## అమావాస్య వేడుకలు



**కల్లూరు మేజర్ న్యూస్:** కర్నూలు నగరం,కల్లూరు అర్బన్,32వ వార్డ్,ముజఫర్ నగర్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఆలయ కమిటి బృందం అధ్యక్షులు వడ్డె ఆంజనేయులు,మాజీ అధ్యక్షులు వడ్డె చంద్ర,సహాయ కార్యదర్శి ఎం. డి.మోహన్,కోశాధికారి వి.విజయ్ కుమార్,సభ్యులు నరసింహులు, నాగిరెడ్డి,కృష్ణ,భజన భక్త బృందం,సేవా భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా అమావాస్య వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు దాత సింధు మహాముని గోత్రం కె.ఎస్.లక్ష్మన్న రావు భార్య రాధమ్మల కుమారుడు కె.ఎస్.నాగరాజు, సతీమణి ఇందుల కుమారుడు దినేష్ జన్మదినం సందర్భంగా కె.ఎస్.మారుతీ, సతీమణి రజిని,కుమారుడు సూర్యల సహకారంతో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారికీ ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ముందుగా ఆలయ పూజారి గుడారం గణేష్ ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

### అఖిలప్రియ గెలుపుతో టెంకాయలు కొట్టి

## మొక్కుబడి తీర్చుకున్న నాయకులు



దర్గాలో టెంకాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్న నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** మండలంలోని కోట కందుకూరు గ్రామం ముస్లిం సోదరులు ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా అఖిల ప్రియ గెలిస్తే 101 టెంకాయలు కొడతామని మొక్కుబడి చేసుకున్నారు. అఖిల ప్రియ భారీ మెజార్టీతో గెలవడంతో గురువారం గ్రామంలోని దర్గా నందు ముస్లిం సోదరులు మరియు మాజీ జడ్పీటీసీ సభ్యులు సుద్ద పల్లె చాంద్ బాషా , సివిల్ కాంట్రాక్టర్ నన్నేభై గారి జిలాన్, అళ్ళ పెద్ద సుబ్బయ్య, ఇస్మాయిల్ తదితరులు 101 టెంకాయలు కొట్టి తమ మొక్కుబడినీ తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాబుపీరా, మహబూబ్ బాషా, పక్కిర్ భాషా మరియు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### క్లబ్ అధ్యక్షులు గురురాజారావు



మొక్కలు నాటుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిక్షించుకోవడం మనందరి బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్క నాటడం చేపట్టాలని ఎమ్మిగనూరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురురాజా రావు పిలుపునిచ్చారు.. గురువారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు సివిల్ కోర్టులో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంతరించిపోతున్న వృక్ష సంపదనం ఒక మనిషి మొక్కను నాటి దాన్ని సంరక్షణ చేసి ఊరు వాడ అంత పచ్చధనన్ని పెంపోందించాలన్నారు.. రాను రాను అంతరించిపోతున్నా అడవుల వల్ల వాతావరణం లో మార్పులు చోటు చేసుకుంటూ వస్తున్నాయన్నారు..అంతే కాక వన్యమృగాలు నేడు ఊర్లకు చేరుతున్న పరిస్థితి నెలకొంది.అంతరించిపోతున్న వణ్యమృగాలాను కాపాడుకోవాలి.. అలాగే వర్షాలు రావడానికి కూడా పర్యావరణ రక్షణ చాలా అవసరం అన్నారు. ప్రెసిడెంట్ యం. ఈకార్యక్రమంలో సెక్రెటరీ రఘురాం, కోర్టు సిబ్బంది జయరాజ్, మహేశ్వరి, సురేష్, మారుతి, రంగనాథ్, బాబు, కుమార్, నర్శి రెడ్డి, భాషా , సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయం చారిత్రాత్మకం



మాట్లాడుతున్న నంద్యాల నాగేంద్ర

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి ఎవరూ ఊహించని స్థాయిలో రాష్ట్ర చరిత్రలో చారిత్రాత్మక ఘన విజయం సాధించిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. ఓటు రూపంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రంను గాడిలో పెట్టాలంటే ప్రజా పరిపాలన రావాలంటే చంద్రబాబు మళ్లీ సిఎం కావాలనే ధ్యేయంతో ప్రజలు కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అరాచకాలకు, విధ్వంస పాలన, దోపిడి, అక్రమ కేసులు, రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడం, రాజధాని లేకుండా చేయడం ఇలా అన్ని విధాలా జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఓటు అనే ఆయుధంతో ప్రజలు జగన్‌ను ఇంటి దారి పట్టించారని అన్నారు. ఈ విజయానికి అంకితభావంతో పని చేసిన కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆంక్షలకు అనుగుణంగా పని చేస్తూ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

### తెలంగాణ మంత్రి సీతక్క ముఖ్యఅతిధిగా

# డ్రామా జూనియర్స్ సీజన్-7

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎప్పటికప్పుడు కొత్త కొత్త షోలు, సీరియల్స్‌తో రెట్టింపు వినోదాన్ని అందించే జీ తెలుగు ఈ వారం మరో రెండు సర్‌ప్రైజ్ అందించేందుకు సిద్ధమైంది. అత్యంత ప్రేక్షాకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుంది. విజయవంతంగా 6సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ ఆదివారం జూన్9 సాయంత్రం 6.0గంటలకు ప్రతి ఆదివారం రాత్రి 9.00గంటలకు. అంతేకాదు భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న కొత్త సీరియల్ మేఘసందేశం జూన్ 10 నుంచి ప్రారంభం కానుంది. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7.30గంటలకు ప్రసారం కానుంది. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారు.




లోగో

### పెద్దకడుబూరులో

# జోరుగా కల్తీ మాంసం విక్రయాలు

- కుళ్లిన మాంసాన్ని అమాయక ప్రజలకు అంటగడుతున్న వైనం
- మలవిసర్జన చేసే చోటే మాంసపు విక్రయాలు
- అనారోగ్యం పాలవుతున్న మాంసాహార ప్రియులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



**పెద్దకడుబూరు, మేజర్‌న్యూస్:** పెద్దకడుబూరు మండల పరిధిలోని అనేక గ్రామాలలో అనారోగ్యపు జీవులను (గొర్రెలను) కొనుగోలు చేసి కొంతమంది మటన్ వ్యాపారస్తులు అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని.. తమతమ షాపులలో కల్తీ మాంసాన్ని ప్రజలకు అధిక ధరలకు అంటగడుతూ జోరుగా విక్రయాలు కొనసాగిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో కొందరు వ్యాపారస్తులు యధేచ్ఛగా కల్తీ మాంస విక్రయాలు కొనసాగిస్తున్నా ఇటు గ్రామ పంచాయతీ అధికారులు గాని, అటు ఆరోగ్య వైద్యులు గాని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ప్రజలు నుంచి తీవ్రంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పెద్దకడబూరు మండలంలో వందల సంఖ్యలో మటన్, చికెన్ దుకాణాలు అడ్డగోలుగా వెలిశాయి. అయితే ఆ యాజమానులు అనారోగ్యం చెందిన గొర్రెల మాంసాన్ని ప్రజలకు అంటగట్టడం వలన అనారోగ్యం పాలవుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే మటన్ షాపులు వద్ద పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పాటు మాంసంపై ఈగలు, దుమ్ము ధూళితో నిండిపోవడంతో ఆ మాంసాన్ని తిన్నవారికి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని వారు హడలి పోతున్నారు. అంతేకాకుండా మటన్ షాపుల్లోనే మద్యం సేవించిన వారికి 'మటన్ ఫ్రై'ల పేరుచెప్పి ఉడికీ ఉడకని ఆహారాన్ని ఇస్తూ మటన్ షాపు యజమాని మద్యం ప్రియుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గొర్రెల మంద యాజమానులు, కాపరులు జబ్బుతో ఉన్న అదేవిధంగా కుక్కలు దాడిచేసి చంపినటువంటి గొర్రెలు, మేకలు, పొట్టేళ్లువంటి మూగజీవాలను అతి తక్కువ ధరలకు మటన్ వ్యాపారస్తులకు అంటగడుతూ కల్తీ వ్యాపారం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. గొర్రెల యజమాని దగ్గర చౌకగా కొనుగోలు చేసినటువంటి అనారోగ్యపు మూగజీవాల మాంసాన్ని కొంతమంది మటన్ వ్యాపారస్తులు గుట్టుచప్పుడు కాకుండా ఆయా గ్రామాలలోను లేదా ఆదోని, ఎమ్మిగనూరు వంటి పట్టణాల్లోని హోటళ్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా కనీసం అయా గ్రామ పంచాయతీ అధికారులు గానీ, పశుసంవర్ధక శాఖ వైద్యులు గానీ మటన్, చికెన్ విక్రయ దుకాణాలను కనీసం తనిఖీలు కూడా చేయకపోవడం పట్ల అయా గ్రామాల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అలాగునే కొందరు మాంస వ్యాపారస్తులైతే మలవిసర్జనం చేసే స్థలంలోనే మాంస విక్రయాలు జరుపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శిలు, జిల్లా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కల్తీ మటన్, చికెన్ విక్రయిస్తున్న షాపుల యజమానులపై దాడులు నిర్వహించి నాణ్యమైన మాంసాన్ని మాంస ప్రియులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# APPSC Group -1 Prelims General Studies
# జనరల్ మెంటల్ ఎబిలిటి

### పార్ట్ - ఎ
### జనరల్ మెంటల్ ఎబిలిటీ, అడ్మినిస్ట్రేటివ్ మరియు సైకలాజికల్ ఎబిలిటీస్

(గత వారం తరువాయి...)

48. ఈ క్రింది దత్తాంశ మధ్యగతాన్ని కనుగొనండి. (రెండు దశాంశ స్థానాలకు సవరించండి).

| వేరియబుల్స్ | పౌన:పున్యం |
|---|---|
| 15-25 | 4 |
| 25-35 | 11 |
| 35-45 | 19 |
| 45-55 | 14 |
| 55-65 | 0 |
| 65-75 | 2 |

1. 39.26 2. 40.26
3. 41.56 4. 42.65

49. ఈ క్రింది చిత్రంలో త్రిభుజాల సంఖ్యను కనుగొనండి :



1. 36 2. 32
3. 48 4. 52

50. ఎ,బి,సి,డి.ఇ,ఎఫ్ మరియు జి అనే పేరుతో ఉన్న ఏడుగురు అబ్బాయిలలో ప్రతి ఒక్కరికి వారంలోని వేర్వేరు రోజున పరీక్ష ఉంటుంది. ఆదివారం నుండి ప్రారంభమై అదే వారంలోని శనివారం ముగుస్తుంది. సి మరియు ఏ లకు మధ్య కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే వారి పరీక్ష కలదు. బి తక్షణ ముందు ఇ కు పరీక్ష కలదు. సి తక్షణ ముందు ఎఫ్ కు పరీక్ష కలదు. ఎ తర్వాత జి కు మాత్రమే పరీక్ష ఉంటుంది. ఈ క్రింది ఎంపికలలో ఏది అబ్బాయి యొక్క సరైన జతను మరియు అతని పరీక్ష రోజుని సూచిస్తుంది?

1. ఎ - గురువారం
2. జి - శుక్రవారం
3. సి - మంగళవారం
4. బి - సోమవారం

51. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి.

ధృవీకరణ (ఎ) - ఎబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తిని యూనివర్సల్ రిసీపియెంట్ అంటారు.

కారణం (ఆర్) -

ఎబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తికి ప్లాస్మాలో ఎ & బి యాంటిజెన్‌లు మరియు యాంటీబాడీలు ఉన్నాయి.

కోడ్ -

1. (ఎ) మరియు (ఆర్) సరైనవి మరియు (ఎ) యొక్క సరైన వివరణ (ఆర్).
2. (ఎ) మరియు (ఆర్) సరైనవి, కాని (ఎ) యొక్క సరైన వివరణ (అర్) కాదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు
4. (ఎ) మరియు (ఆర్) రెండూ తప్పు

52. ఈ దిగువ ప్రశ్నలో ఇవ్వబడిన నాలుగు ప్రత్యామ్నాయాలు ఎ,బి,సి మరియు డిలో మాతృకను పూర్తి చేసే సరైన సమాధాన చిత్రాన్ని ఎంచుకోండి.




1. బి 2. డి
3. సి
4. పై చిత్రాలు ఏవీ మాతృకను పూర్తి చేయలేవు.

53. 63 కి.మీ./గం వేగంతో ప్రయాణించే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 199.5 మీటర్ల పొడవు ఉన్న విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌ను 21 సెకన్లలో దాటగలదు. 157 మీటర్ల పొడవు మరియు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి వ్యతిరేక దిశలో గంటకు 54 కి.మీ./గం వేగంతో ప్రయాణిస్తున్న దూరంతో ఎక్స్‌ప్రెస్ పూర్తిగా దాటడానికి (వారు కలిసిన క్షణం నుండి) వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఎంత సమయం పడుతుంది?

1. 8 సెకన్లు
2. 10 సెకన్లు
3. 12 సెకన్లు
4. 16 సెకన్లు

54. ఈ క్రింది బార్ చార్ట్‌ని అధ్యయనం చేసి క్రింద ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. 2024లో వివిధ ఐఐటి ల నుండి బి.టెక్. పరీక్షకు హాజరైన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్యను చార్ట్ చూపుతుంది.

భారతదేశంలోని వివిధ ఐఐటిల నుండి బి.టెక్. పరీక్షకు హాజరైన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య

ఐఐటి కాన్పూర్ మరియు ఐఐటి పూణే నుండి పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య ఐఐటి మద్రాస్, ఐఐటి తిరుపతి మరియు ఐఐటి బాంబే నుండి పరీక్షకు హాజరైన విద్యార్థుల సగటు సంఖ్యలో




ఎంత శాతం? (వరుసక్రమంలో)

1. 60% మరియు 85%
2. 64% మరియు 90%
3. 65% మరియు 75%
4. 62% మరియు 90%

**ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3-2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని జనరల్ మెంటల్ ఎబిలిటి,అడ్మినిస్ట్రేటివ్ మరియు సైకలాజికల్ ఎబిలిటీ ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం.**




55. ఈ క్రింది ఇచ్చిన ప్రకటనలను మరియు తీర్మానాలను చదవండి. ఇచ్చిన ప్రకటనల నుండి తార్కికంగా అనుసరించే తీర్మానాలను ఎంచుకోండి.

ప్రకటనలు -

ప్రొఫెసర్లందరూ వైద్యులు

వైద్యులందరూ ఇంజనీర్లే.

కొందరు ప్రొఫెసర్లు లాయర్లు.

తీర్మానాలు -

1. ప్రొఫెసర్లందరూ ఇంజనీర్లు
2. ఇంజనీర్లందరూ లాయర్లు
3. కొందరు వైద్యులు లాయర్లు.

1. తీర్మానం 1 మాత్రమే అనుసరిస్తుంది.
2. తీర్మానాలు 1 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
3. తీర్మానాలు 1 మరియు 2 మాత్రమే అనుసరిస్తాయి.
4. తీర్మానాలు 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.

56. మీరు సార్వత్రిక ఎన్నికలు 2024లో ఒక పోలింగ్ స్టేషన్‌కు పోలింగ్ అధికారి అని మరియు మావోయిస్ట్ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఆ పోలింగ్ బూత్ ఉందని భావించండి. పోలింగ్ రోజున మావోయిస్టుల బృందం వచ్చి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ తుపాకులతో కాల్పులు జరిపి కార్యకలాపాలకు అంతరాయం కలిగించేందుకు ప్రయత్నించారు. అపుడు మీరు ఏమి చేస్తారు?

1. వెంటనే పోలింగ్‌ను ఆపివేసి, సంఘటన గురించి మీ ఉన్నతాధికారులకు తెలియజేయడం
2. పోలీసులను అదనపు బలగాలను సమకూర్చుకొని అక్కడ ఉన్న మావోయిస్ట్‌లను ప్రతిఘటించమని కోరడం.
3. అక్కడ ఉన్న పోలీసు బలగాలకు తెలియజేయడం మరియు ముఖ్యమైన పత్రాలు మరియు ఇవిఎమ్‌ల భద్రత నిర్ధారించమని వారిని కోరడం.
4. మావోయిస్టులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమని మీక్రింది స్థాయి అధికారులను మరియు ఓటర్లను అడగడం.

57. r వ్యాసార్థం గల ఒక వృత్తం 2p చుట్టుకొలత గల బహుభుజి యొక్క అన్ని వైపులు nని తాకితే, అపుడు ఆ బహుభుజి యొక్కవైశాల్యం ఎంత అవుతుంది?

1. p+n/2r
2. (p-n)r
3. (2p-n) r
4. pr

58. ఒక రిక్రియేషన్ క్లబ్‌లో సామ్, గౌతమ్, నగేష్, దీపక్ మరియు అనుప్ పేకాట ఆడుతున్నారు. సామ్ గౌతమ్‌తో ఇలా అంటాడు. నువ్వు నాకు మూడు కార్డులు ఇస్తే నీ వద్ద అనూప్ తో సమానంగా మరియు నేను నీకు మూడు కార్డ్‌లు ఇస్తే నీ వద్ద దీపక్‌తో సమానంగా కార్డులు ఉంటాయి. సామ్ మరియు గౌతమ్ ఇద్దరి దగ్గర కార్డ్‌లు కలిపితే అవి దీపక్ మరియు అనూప్ ఇద్దరి దగ్గర ఉన్న కార్డ్‌లు కంటే 10 ఎక్కువ ఉన్నాయి. నగేష్ దగ్గర ఉన్నదానికంటే గౌతమ్ దగ్గర రెండు కార్డ్‌లు ఎక్కువ ఉంటే మరియు మొత్తం కార్డ్‌ల సంఖ్య 133 అయితే, గౌతమ్ దగ్గర ఎన్ని కార్డ్‌లు ఉన్నాయి?

1. 35 2. 45
3. 20 4. 25

59. కింది ప్రశ్నలో చిత్రం (ఎ), ఈ దిగువన ఉన్న ప్రత్యామ్నాయ పి, క్యూ, అర్, మరియు యస్ చిత్రాలలో ఎందులో భాగంగా ఉందో మీరు కనుగొనండి.




1. P 2. Q
3. R 4. S

60. ఒక నిర్దిష్ట కోడ్ భాషలో బీహార్‌ను ఉత్తరప్రదేశ్‌గా, ఉత్తరప్రదేశ్‌ను పంజాబ్‌గా, పంజాబ్‌ను అస్సాంగా, అస్సాంను గోవాగా, గోవాను బెంగుళూరుగా మరియు బెంగుళూరును సిక్కింగా కోడ్ చేస్తారు. అయితే భారత ప్రధాని ఇటీవల ఏ రాష్ట్రంలో ఎయిమ్స్‌ను ప్రారంభించారు?

1. గోవా
2. అస్సాం
3. పంజాబ్
4. బీహార్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 48)1 | 49)1 | 50)2 | 51)1 | 52)2 |
| 53)4 | 54)4 | 55)4 | 56)2 | 57)3 |
| 58)3 | 59)4 | 60)3 | | |

## అఖిలప్రియ గెలుపుతో ముక్కుబడును తీర్చుకున్న తెలుగు తమ్ముళ్లు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులుబ్రహ్మానంద రెడ్డిడిఎం భాష ,మస్తాన్ ,సింహాద్రి,శకూర్ ,షరీఫ్ ,మహమ్మద్ ,ఓబయ్య ,రమణారెడ్డి ,లక్ష్మయ్యలు భూమా అఖిలప్రియ గెలుపు సందర్భంగా గురువారం మండలంలోని పెద్ద వంగలి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. అలాగే కడప



జిల్లాలోని మైలవరం డ్యామ్ సమీపంలోని గైబుసాపహాడ్ దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల్లో భూమా అఖిల ప్రియ అత్యధిక మెజార్టీతో గెలుపొంద డంతో మొక్కుబడులు తీర్చుకున్నామన్నారు. నిరంతరం ప్రజల సేవలో ఉన్న భూమా అఖిలప్రియ ను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు.

## దళిత వృత్తిదారుల సమస్యలపై దృష్టి పెట్టాలి

**కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్..**




**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** దళిత సమస్యల పరిష్కారంపట్ల పాలకవర్గాల ద్రుష్టి లేని కారణంగానే దళితుల సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుని ఉన్నాయని, మెజారిటీ ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకోబడ్డ నూతన ప్రభుత్వమైనా సామాజిక అసమానతలను తొలగించి దళిత వృత్తిదారుల సమస్యలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి పరిష్కరించాలని కెవి పియస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్య క్షులు కరుణాకర్‌లు కోరారు. గురువారం కెవిపియస్ గోనెగండ్ల మండల కమిటి సమావేశాన్ని ఆ సంఘం మండల అధ్యక్షులు మారేసు అధ్యక్షతన బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. కెవిపిఎస్ మండల కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి. ఆనంద్‌బాబు,జిల్లా ఉపాధ్యక్షులు బి. కరుణాకర్ లు మాట్లాడుతూ రాష్ట్రం లో నూతనంగా కొలవు తీరబోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి శు భాకాంక్షలు మరియు స్వాగతం తెలియజేశారు. గత ప్రభుత్వం అందరికి పెన్షన్ లు పెంచుతూ వచ్చిన గత ప్రభుత్వం డప్పు వృత్తి కళకు సంబందించిన పెన్షన్ ను మాత్రం పెంచలేదన్నారు. అలాగే స్మశానంలో గుంతలు తీసే వృత్తి దారులను, తంబుర కళాకారుల ను ఇప్పటికి వృత్తి దారులుగా గుర్తించలేదన్నారు. చర్మకారులకు ఇవ్వాల్సిన కిట్లు, వృత్తి కేంద్ర నిర్మాణం పట్ల ఎలాంటి చొరవచూ పలేదని, అందుకే గత ప్రభుత్వం సామాజిక తరగతుల ఆగ్రహానికి గురి కావలసి వచ్చిందన్నారు. కొత్త గా అధికారానికి రాబోతున్న నాయకులయినా ఈ సామాజిక అసమానతలను తొలగించి, దళిత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలా జరగని క్రమమే గనుక ఎదురైతే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఐక్యత పోరాటం ద్వారా మన సమస్యలను పరిష్కరించుకునేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశం లో కెవిపియస్ మండల నాయకులు దేవదాస్, రంగన్న, సంటెన్న, దస్తగిరి, పెద్ద కరెన్న, కొండయ్య, మునిస్వామి, జయరాజు, యోహాను, నగేష్, భీమన్న తోపాటు మరో పదిహేను మంది నాయకులు పాల్గొన్నారు.

## పెద్దకడబూరులో పట్టు నిలుపుకున్న రమాకాంత్ రెడ్డి

- మంత్రాలయం, కౌతాళం, కోసిగి మండలాల ఓటర్లు వైసీపీ వైపే మొగ్గు
- టీడీపీకే జై కొట్టిన పెద్దకడబూరు మండల ఓటర్లు


రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి

**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రమంతటా చంద్రబాబు హవా కొనసాగుతుంటే.. మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం పరిస్థితులు అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మంత్రాలయం హ్యాట్రిక్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి తన హవాను కొనసాగించారు. అయితే రాష్ట్రమంతుటా ఓటర్ల మూడ్ టీడీపీ వైపు ఉంటే.. మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో ఉన్న కోసిగి, మంత్రాలయం, కౌతాళం మండలాల ఓటర్ల మూడ్ మాత్రం వేరే విధంగా కొనసాగడం గమనార్హం. గత మే నెల 13వ తేదీ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలోని మూడు మండలాల నుంచి వైసీపీ పార్టీకి మెజారిటీ లభించడంతో టిడిపి పార్టీకి గట్టి షాకే తగిలింది. కౌతాళంలో టిడిపి అధినేత చంద్రబాబు, కోసిగిలో నందమూరి వారసుడు బాలకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించినా ఫలితం లేకుండా పోయింది. అయితే పెద్దకడబూరు మండలం రిజల్ట్స్ మాత్రం టీడీపీ పార్టీకి ఊరటనిచ్చిందనే చెప్పవచ్చు. ఈ మండలంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, టిడిపి సీనియర్ నాయకుడు నరవ రమాకాంత్ రెడ్డి ఒక స్టార్ క్యాంపయినర్ గా అన్నీతానై డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత 2019 ఎన్నికల్లో అప్పటి జగన్ ప్రభంజనంలో ఈ మండలం నుంచి వైసీపీ అభ్యర్థి బాలనాగిరెడ్డికి ఏకంగా 9,500 పైచిలుకు ఓట్లు లభించాయి. ఈసారి ఎన్నికల్లో ఆ లోటును పూడ్చుకుని ఎలాగైనా టిడిపి పార్టీకి మెజారిటీ తీసుకురావాలన్న లక్ష్యంతో.. రమాకాంత్ రెడ్డి ప్రజలతో మమేకమవుతూ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పని చేశారు. దీంతో ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డికి 151 ఓట్లు మెజారిటీ లభించింది. మూడు మండలాల ప్రజలు రాఘవేంద్ర రెడ్డికి షాక్ ఇచ్చినా.. పెద్దకడబూరు మండల ప్రజలు మాత్రం ఆయనకు జై కొట్టారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల మధ్యనే ఉంటున్న రమాకాంత్ రెడ్డి చేసిన కృషి వల్లనే మండలంలో టీడీపీ పార్టీకి ఈమాత్రం మెజారిటీ అయినా దక్కిందని పలువురు భావిస్తున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని మూడు మండలాలు వైసిపి వైపు మొగ్గు చూపగా.. ఒక్క పెద్దకడబూరు మండలం మాత్రం టీడీపీ వైపు చూసేలా చేసిన రమాకాంత్ రెడ్డి తన పట్టును నిలుపుకుని సత్తా చాటుకున్నట్లయ్యింది.

## టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

**– ఎమ్మెల్యే జయసూర్య సంతాపం**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు కె.అబ్దుల్ హలీం వయస్సు (60) గుండెపోటుతో మరణించడం జరిగింది. అతని మృతికి నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ గిత్తా జయసూర్య పూలమాల వేసి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన టీడీపీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ఆయన మృతి పార్టికి తీరని లోటు అని టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డిఅన్నారు. అతనివెంటటీడీపీసీనియర్‌నాయకుడు సుధాకర్‌రెడ్డి, సల్కోటి గోవర్థన్‌రెడ్డి, ఇద్రూస్, మగ్బుల్, భుశ్వగౌడ్, ఉబేదుల్లా, భాస్కర్, పరశురాం, దాసు, కురువ వెంకటేశ్వర్లు పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.



## శ్రీ శ్రీ గిడ్డాంజినేయస్వామికి అమావాస్య రోజున ప్రత్యేక పూజలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గిడ్డాంజినేయస్వామికి బుదువారం అమావాస్య రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఉదయం 8గంటల నుండి 1గంట వరకు ఆకుపూజ. కుంకమార్చన. పంచామృతాబిషేకం. బిల్వార్చన. జలాభిషేకం. రుద్రాబిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే బసలదోడ్డి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ పైరాయి అంజినేయస్వామిని కూడా భక్తులు స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆంజనేయ స్వామికి గౌరు వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** బొద్దువాని పల్లిలో వెలసిన ఆంజనేయ స్వామికి నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు గౌర వెంకట్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం అమావాస్య కావడంతో గౌరు గౌరువెంకట్ రెడ్డి తనయుడుజనార్దన్ రెడ్డితో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు పూసులురు ప్రభాకర్ రెడ్డి,లొద్దిపల్లె బైరాపురం టిడిపి నాయకులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించు కున్నారు.

## బీసీజీ టీకా తప్పనిసరి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** టీబీ నివారణకు బీసీజీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ అన్నారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని సచివాలయాలలో వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 870 మందికి బిసిజీ టీకాలు వేసా మన్నారు.ఈ టీకాలను ప్రతి గురువారం సచివాలయాల పరధిలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు పైబడిన వారికి ఈ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమ ంలో సూపర్వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.


టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి ఇమ్రాన్

## మొక్కుబడి చెల్లింపు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీ సాధించి ఎమ్మెల్యేగా గౌరీ చరిత రెడ్డి ఎంపీగా బైరెడ్డి శబరి విజయం సాధించినందుకు టీడీపీ నాయకులు మొక్కుబడి చెల్లించుకున్నారు. మండల పరిధిలోని కాల్వ గ్రామంలో వెలసిన కోనేటి ఆంజనేయస్వామి



గుడిలో అమావాస్య పురస్కరించుకొని గురువారం 101 టెంకాయలు స్వామివారికి మొక్కుబడి చెల్లించుకున్నారు.కాల్వ టిడిపి నాయకులు రజాక్ బాషా రఘు నాథరెడ్డి ఆంజనేయులు రెడ్డి కానుగల డేవిడ్ రామ గోవిందు ఏడుకొండలు నాగేశ్వరరావు దేవదాస్ కనకాల పెద్దశాలుబాషా హుస్సేన్ బాషా జావిద్ మహబూబ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా క్రీడాకారులు సాధన చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రీడాకారులు తమ తప్పకుండా సాధన చేయాలని విజిలెన్స్ సీఐ సునిల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అన్నారు. గురువారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్‌క్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు సాధన చేయడం వల్లే తమ క్రీడల్లో మంచి నైపుణ్యత సాధిస్తారన్నారు. క్రీడల్లోని అన్ని మెళకువలను నేర్చుకోవాలన్నారు. అనంతరం క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేశారు.


సమ్మర్ క్యాంపును పరిశీలిస్తున్న దృశ్యం

# నంద్యాల ప్రజలకు అండగా ఉంటా

## గెలుపుతో బాధ్యత పెరిగింది – ఎమ్మెల్యే ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అధికార వైకాపాను చెల్లాచెదురు చేసిన చారిత్రక విజయం కూటమి బాధ్యతను మరింత పెంచిందని మాజీ మంత్రి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈసందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఫరూక్‌ను టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాలలతో శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సోమివెట్టి వెంకటేశ్వర్లుతో నాకు 40ఏళ్ళ రాజకీయ పరిచయం ఉందని ఎన్నోసార్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నియమితులయ్యారని వారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందన్నారు. నాకు అభినందనలు తెలుపడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చినా నేనుంటానని హామీ ఇస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తామని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్కసారి అధికారం ఇచ్చాక ఏమి చేసినా సహిస్తారు భరిస్తారు అనే తరహాలో వ్యవహరించడంతో వైకాపాను కిలోమీటర్ల లోతున భూమిలో పాతిపెట్టేశారని చురకలు వేశారు. ఈనేపథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం సునామీ లాంటి తీర్పునిచ్చిన ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ మొదటి రోజు నుంచే వారికి సేవకులమే అనే బాధ్యతతో ఉంటామని తెలిపారు. అహంకారానికి మూల్యంగానే వైకాపాను ప్రజలు 151 నుంచి 11కి పడేశారని అది గుర్తుంచుకుని ముందుకు వెళతామని లోకేష్ సూచించారని తెలిపారు. చరిత్ర ఎరుగని విజయంతో ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను పూర్తి చేద్దామన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సిన బాధ్యత కూడా తమపైన ఉందని ఆదిశగా అందరమూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కూటమి ఘనవిజయాన్ని పురస్కరించుకుని నంద్యాల ఆర్యవైశ్య నాయకులు శ్యాంసుందర్‌లాల్, శ్యాంసుందర్ గుప్త, మోహన్, తదితరులు ఘనంగా ఫరూక్‌ను సత్కరించారు.



ఎమ్మెల్యే ఫరూక్‌ను అభినందిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



ఎమ్మెల్యే ఫరూక్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

# ఈవీఎంలను భద్రపరచి సీల్ వేశాం

## – కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన



సీల్ వేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కౌంటింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రం నుంచి తీసుకవచ్చిన ఈవీఎంలను నియోజపకవర్గాల వారీగా కలెక్టరేట్లోని ఈవీఎం గోడౌన్‌లో భద్రపరచి సీల్ వేశామని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరచి సీల్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్‌లలోని కింద అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంటుకు సంబంధించి వివి ప్యాట్‌లను, పై అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంటుకు సంబంధించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను భద్రపరిచామన్నారు. కలెక్టర్ వెంట జేసీ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనేజపీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ మధుసూదన్‌రావు, డీపీవో నాగరాజునాయుడు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధినేతను కలిసిన ఎమ్మెల్యే బీసీ



చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె శాసన సభ్యుడు బీసీ జనార్ధన్ రెడ్డి గురువారంనాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు చంద్రబాబునాయుడును మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచిన బీసీ జనార్ధన్ రెడ్డిని చంద్రబాబునాయుడు అభినందించారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా వారిని అభినందించడంతోపాటు మంచి భవిష్యత్తు ఉందని వారి సేవలను కొనియాడారు.



లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బీసీ

## దండుకున్నారు..

# నాణ్యతను వదిలేశారు

- ప్రభుత్వ కాలేజి నాడు నేడు పనులలో బీటలు
- 6 నెలలు కాకముందే పగుళ్ళు ఇచ్చిన గోడలు
- ఎండలకు పగుళ్ళు ఇచ్చాయన్న కాలేజి ప్రిన్సిపల్



గోడలు పగుళ్ళు ఇచ్చిన దృశ్యం

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం కోట్ల రుపాయలు వెచ్చించి బడులు, కళాశాలలోని విద్యార్థులకు మంచి వసతి భవనాలు నిర్మించుటకు నాడు నేడు పనులు చేపట్టింది. ఇందులో భాగంగా బండి ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ కాలేజీకి మేజర్, మైనర్ రిపేర్లతో పాటు లేడీస్ టాయిలెట్స్ కోసం 30 లక్షలు కేటాయించింది. ప్రిన్సిపల్, అసిస్టెంట్ ఇంజనీరులతో పాటు ఉపాధ్యాయులు, ఇద్దరు తల్లిదండ్రులను కమిటీగా చేర్చి నాణ్యమైన పనులు చేపట్టేలా అందరి సమక్షంలో బిల్లులు జరిగేలా ప్రభుత్వం నిర్ణయించింది. నాడు నేడు పనుల అసిస్టెంట్ ఇంజనీరు, కళాశాల ప్రిన్సిపల్ నాణ్యతను పట్టించుకోకుండా పనులలో కమీషన్లు దండుకున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం నుండి నత్తనడకన టాయిలెట్స్ పనులను ప్రారంభించి దాదాపు సంవత్సరం కావస్తున్నా ఇంకా పూర్తిచేయలేని పరిస్థితి. అయినప్పటికి 6 నెలల క్రితం చేసిన టాయిలెట్స్ గోడలు బీటలు వారాయి. మరికొన్ని చోట్ల పగుళ్ళు ఇచ్చాయి. పనులలో నాణ్యత లేకపోవడం కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు అధికారులు కమీషన్లు దండుకొని ఇష్టానుసారంగా చూసిచూడనట్లు పనులను చేయడం పట్ల అటు గ్రామ ప్రజలతో పాటు విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విషయం బయటికి పొక్కకుండా మరో 5 లక్షలు మరమ్మత్తులకు ఇవ్వాలని నాడు నేడు పనుల అధికారులను ప్రిన్సిపల్ కోరగా వారు నిరాకరించారని సమాచారం. గోడల పగుళ్ళపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా వేసవికాలం ఎండల వల్ల గోడలు పగుళ్ళు ఇచ్చాయని హాస్యాస్పద సమాధానం ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు లేకపోవడంతో నాడు నేడు పనులలో నిర్లక్ష్యంతో పాటు కమీషన్లు దండుకుంటున్నారని మండల వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నాణ్యత పాటించకుండా కమీషన్లు దండుకున్న అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# టీడీపీ గెలుపుతో ఆనందోత్సవాలు



కెవి.సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపొందడంతో గురువారం కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధినేత కె.వి.సుబ్బారెడ్డి ఇంట్లో ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కెవి సుబ్బారెడ్డి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కొత్త కార్యాలయ నిర్మాణానికి తన వంతుగా రూ.10లక్షల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. జగన్ చేసిన అరాచక పాలన వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. టీడీపీ పాలనలో ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు పసుపుల మురళీక్రిష్ణ, వడ్డెర సంఘం నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబునాయుడుని కలిసిన

# ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** జాతీయ టిడిపి పార్టీ అధినేత.. కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఉండవల్లి లోని చంద్రబాబు స్వగృహంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్న సందర్భంగా చంద్రబాబుకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో భూమా అఖిల ప్రియ మంచి మెజార్టీతో గెలుపొందినందుకు అఖిల ప్రియను చంద్రబాబు అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని భూమా అఖిలప్రియకు సూచించారు.



చంద్రబాబును కలిసిన భూమా అఖిలప్రియ

## ఎమ్మెల్యే టీజీ భరత్‌ను కలిసిన

# ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు



భరత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌ను గురువారం పలువురు ప్రముఖులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విసిహెచ్.వెంగల్‌రెడ్డి, సెక్రటరీ జవహర్‌లాల్, మాజీ జిల్లా అధ్యక్షుడు క్రిష్టఫర్, దేవకుమార్, సిటీ ప్రెసిడెంట్ కాశెన్న, క్లాస్4 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు ఎమ్మెల్యే భరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.